# మాకూ ఒక మనసున్నాది

రోజూ నాకు బోల్డంతమంది ఆడోళ్లు కన్పిస్తారు. ఆళ్లని సూత్తుంటే నాకు బలే ఇదైపోద్ది. ఆ ఇది కూడా రకరకాలుగా ఉంటాది. ఆళ్ల వొయుసునిబట్టి, అందాన్నిబట్టి, ఏసుకున్న బట్టల్ని బట్టి, ఒంటి రంగునిబట్టి, కొన్నిసార్లు బయటికి కన్పించే ఒళ్లునిబట్టి... రకరకాలుగా అయిపోద్ది నాకు. కొంతమందిని సూత్తుంటే ఇకారంగా ఖూడా ఉంటాది, అది వేరే ఇసయం!

ఇరవయ్యేళ్ల అందమైనఅమ్మాయి అందంగా, సంసార పచ్చంగా సీర కట్టుకొని హమ్సలాగా నడిచెల్తుంటే... నేనో పాతికేళ్ల అందమైన అబ్బాయినై ఫుల్ సేతుల చొక్కా ఫాంటు లోపల పెట్టుకొని, తోలు బెల్టు పెట్టుకొని ఆ అమ్మాయి ప్రక్కనే ఆ అమ్మాయి లాగే అందంగా నవ్వుతూ నడవాలన్పిస్తాది.

కొత్తగా పెళ్లైన జంట మోటారు సైకిలు మీద ఎల్లడం కన్పిస్తే ఆ ముందు కూకున్న అతగాడిని నేనే అయ్యి మోటారు సైకిల్ని అంతకంటె జోరుగా పోనివ్వాలన్పిస్తాది.


అనుకోడం తప్పుగా ఉంటాదేమోగానీ... లుంగీల్లాంటివి, బనీనుల్లాంటివి ఏసుకొని ఏపుగా ఎదిగిన ఆడపిల్లలు ఎత్తు చెప్పులేసుకొని... అందులోనూ లోపలేమీ ఏసుకోకుండా జోరుగా నడుత్తా ఉంటే ఎగిరెగిరి పడే గుండెలకేసి నా చూపు పడినప్పుడు నా గుండె అదోలాగా అయిపోద్ది, చిరాకూ కలుగుద్ది !

కొంతమందైతే చక్కని చీరే కట్టుకుంటారుగానీ ఆడది పైట ఎందుకేసుకుంటుందో సరిగ్గా అందుకు కానట్టు ఏసుకుంటారు. పైగా పొట్ట, బొడ్డు కన్పించేలాగ చీరని... వీపంతా కన్పించేలాగ రవికనీ ఏసుకొని ఎళ్లిపోయే ఆడోళ్లని సూత్తున్నప్పుడు మాత్రం ముందు మనసు అదోలా అయిపోయి నా పని గొడవే మర్చిపోయినా తర్వాత నాలో నేనే గొణుక్కుంటాను.

అయినా నన్ను, నా ఆలోచనల్ని పట్టించుకొనే వొళ్లెవర్లే?

డిగ్గిరీలు, డాక్టరుకోర్సులు సదివే అమ్మాయిలు... ఆల్లని సూత్తే నాకు ముచ్చటేస్తాది.

మరి కొంతమంది కన్పిస్తారు నాకు...



కోరుకొండ సత్యానంద

స్టార్ రైటర్-స్టార్

టాప్ రైటర్ మన్నెం శారద బిజీ హీరో సుమన్‌తో
మీ కోసం చేసిన స్పెషల్ ఇంటర్వ్యూ



వెండితెర సూపర్ హీరో సుమన్ సచిత్ర వార పత్రిక
గోల్డెన్ పెన్ రైటర్ మన్నెం శారదకు మీ కోసం
ఇచ్చిన ఇంటర్వ్యూ

పై వారం ప్రారంభం!


మమ్మీ అనో, అమ్మా అనో పిలిచే వరకూ ఆ మొదటావిడ రెండో ఆవిడకు అమ్మవు తుందని పోల్చుకోలేను ఆవిడ ఏసుకున్న ఏసం చూసి.

ఏమైనా ఆల్లందరూ నా కంటే ఎంతో... ఎంతో అదరుష్టమంతులు. తింటారు, తిరుగుతారు, నవ్వుతారు, తుళ్ళు తార .. కష్టాలున్నా అయ్యన్నీ ఒకెత్తు, వాళ్లకున్న జీవితం ఒకెత్తు.

నేనూ తింటాను, తిరుగుతాను... కానీ నా బతుకో? కుక్కబతుకు! అమ్మో, అలా అంటే కుక్కలకి కూడా కోపం వస్తాదేమో? ఎందుకంటే మనిషి కన్నా ముందు సంద్ర మండలానికి ఎల్లింది కుక్కేనంట కదా? (నా సిన్నప్పుడు ఎవురో అనుకుంటుంటే ఇన్నా న్లెండి!)

నిజానికి నేనసలు ఆల్లెవరి కంటిలోనూ పడనేమో? పడినా ఆల్లు నన్నసలు మని సిలాగా సూత్తారా? నేనూ ఆల్లని మను సుల్లాగా సూడను, దేవతల్లాగా సూత్తాను.. మనసు మాత్రం ఉంది కాబట్టి నా ఆలోచ నలు, ఊహలు ఎక్కడెక్కడికో ఎల్లిపోతాయి. అయినా అందులో ఒక్కటి కూడా జరగదు.

కొంతమంది సక్కని అమ్మాయిల్ని సూస్తుంటే నాకు ఏడుపొచ్చేస్తాది... అలాంటి అమ్మాయికి మొగుడ్నై బతుకుని బంగారంలాగా ఈడ్చే అదురుష్టం ఈ జన్మకి లేదని కుళ్ళి కుళ్ళి ఏడుత్తుంటాను. ఒక్కో రాతిరైతే కంటి మీద కునుకే ఉండదు. ఎంతేడిసినా నా బతుకు బంగారం ఎట్టా అవ్వుద్ది? ఒక్కోసారైతే అందరూ నాలాగా అయిపోతే ఎంత బాగుణ్ను అని అన్పిస్తాది... ఛ ఛ... అలా అయితే ఈ భూమ్మీద ఉండేది కన్నీళ్ళే కదా? అని మళ్లీ నేనే అనుకుంటాను.

ఒక్కోసారి నచ్చిపోదామన్పిస్తాది. కానీ ఎందుకో అంత ధైర్యం సేయలేకపోయానె ప్పుడూ!

తన అందంతో నన్ను మురిపించే అమ్మాయి నాకు దొరక్కపోయినా, దొరకదని తెలిసినా... నేనంటే అభిమానం సూపించే 'మంగ' తోడే నాకు కన్పించే అందమైన అమ్మాయిల తోడు అని సరిపెట్టుకుంటాను.

* * *

రోజూ నాకు బోల్డంత మంది మగోళ్లు కన్పిస్తారు. ఆళ్లని సూత్తుంటే నాకు బలే ఇదైపోద్ది. ఆ ఇది కూడా రకరకాలుగా ఉంటాది. ఆళ్ల వొయసునిబట్టి, రంగుని బట్టి, నడకని బట్టి, దర్జానిబట్టి రకరకాలుగా అన్పిస్తాది నాకు. కొంతమందిని సూత్తుంటే ఇకారంగా కూడా ఉంటాది, అదివేరే ఇసయం!

పాతికేళ్ల అందమైన అబ్బాయి ఒక్కడే ఠీవిగా నడిచెల్లిపోతుంటే... నేనో ఇరవయ్యేళ్ళ నాజూకైన అమ్మాయినై... గులాబీ రంగు చీర, అదేరంగు రవిక, చీర కుచ్చీలు చక్కగా పెట్టుకొని అతని చేయి పట్టుకొని నవ్వుతూ మాట్లాడుతూ నడవాలని అన్పి స్తాది...

కొత్తగా పెళ్లైన జంట స్కూటరు మీద ఎల్లడం కనిపిస్తే నేను ఎనక కూర్చున్న అమ్మాయినై అతని నడుం చుట్టూ ఒక చేయి వేసి దర్జాగా ఎల్లాలన్పిస్తాది.

కొంతమంది మగాళ్ళు దొరికిందంతా తినేస్తారేమో మరి, పొట్ట ముందుకు పెంచేసి నడవలేక నడవలేక నడుస్తారు. పైగా చొక్కాని పాంటు లోపల పెట్టి తనేదో పెద్ద అందగాడిలాగా రోడ్డుమీద ఎల్లిపోయే అమ్మా యిలకేసి మిర్రిమిర్రి చూస్తారు.

తాగుబోతులు, తిరుగుబోతులు.. అలాంటి మగోళ్లని చూస్తే చిరాకేసినా చక్కగా, అందంగా, పొడవుకి తగ్గ ఒళ్లు, ఒంటికి నప్పే బట్టలు ఏసుకునే కుర్రోళ్లని చూస్తుంటే నా మనసు అదోలా అయిపోద్ది.

ఏమైనా ఆళ్లందరూ అదురుష్టమంతులు. సినిమా హీరోల్లా ఉన్నా, తాగుబోతులైనా, తిరుగుబోతులైనా ఆళ్ళ జన్మలు ఏనాడో పెట్టి పుట్టేయి. అందుకే లోకంలో అందాన్ని చూసి ఆనందిస్తున్నారు, సుకాలు అనుభవిస్తు న్నారు.

ఒక్కో వయసులో ఉన్న అబ్బాయిని చూస్తే నాకు ఏడుపొచ్చేస్తాది. అలాంటి అబ్బాయికి పెళ్లాన్నై బతుకుని బంగారంలాగా ఈడ్చే అదురుష్టం ఈ జన్మకి లేదని కుళ్లి కుళ్లి ఏడుస్తుంటాను. ఒక్కో రాతిరైతే కంటి మీద కునుకే ఉండదు. ఎంతేడిసినా నా బతుకు బంగారం ఎట్టా అవ్వుద్ది? ఒక్కో సారైతే మనుషులందరికీ నాలాగే అయిపోతే ఎంత బాగుణ్ను అనుకుంటాను పాపిష్టిదాన్ని.. మళ్లీ నాకే అన్పిస్తాది, అందరూ నాలాగే ఉంటే ఈ లోకంలో ఉండేది కన్నీళ్ళే కదా అని!

ఇలాంటి బతుకు బతకడం కంటే సచ్చి పోతేనే మంచిదని సానాసార్లు అనుకున్నాను గానీ ఎప్పుడూ సచ్చిపోలేకపోయాను.

అందగాడైన మగోడు నాకు మొగుడుగా రాకపోయినా, రాడని తెలిసినా... నేనంటే ఎంతో ఇదైపోయే 'సూరి'గాడి తోడే నేను చూసే అందమైన అబ్బాయిల తోడని సరిపె ట్టుకుంటాను. సరిపెట్టుకోకపోతే అంతకంటే నేను చేయగలిగింది ఏముంది?

ఇంతలో ఇంత, ఇదైనా ఏనాడో చేసు కున్న పుణ్యమే! కాకపోతే 'పెద్ద రోగం' వొచ్చి మొండివైపోయిన చేతుల్తో అడుక్కుం టున్న నాకు అదే రోగంతో కాళ్ళు మొండిదేరి పోయి చక్రాల చెక్కబండిలో అడుక్కుంటున్న సూరిగాడి తోడైనా దొరక్కపోయి ఉంటే ఏ తోడూలేక నేనేమైపోయేదాన్నో!? ●